UTF
ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
A.P.UNITED TEACHERS' FEDERATION
Ph No: 27677242; Fax No: 27650366; email:aputf2000@yahoo.com

ప్రచురణార్థం

తేది. 04.12.2013

# రేపటి నుండి లాంఛనంగా హెల్త్‌కార్డ్సు స్కీమ్ ప్రారంభం

నేడు యుటియఫ్ రాష్ట్ర నాయకులు గౌరవాధ్యక్షులు ఎన్.నారాయణ, అధ్యక్షులు ఎ.నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరావులు వైద్య, ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ సాహ్నిగారిని కలిసి, హెల్త్‌కార్డ్స్ ఆన్‌లైన్ చేయుటలో ఎదురవుతున్న ఆటంకాలు మరియు సందేహాల గురించి ప్రాతినిధ్యము చేయనైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల ఆరోగ్య పథకము (ఇహెచ్ఎస్) రేపటి నుండి లాంచనంగా ప్రారంభమగుచున్నదన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు త్వరగా ఎన్‌రోల్‌మెంట్ చేసుకోవాలని కోరినారు. 2014 జనవరి ఒకటి నుండి వైద్యము ప్రారంభమవుతుందన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు జనవరి జీతాలు / పెన్షన్ల నుండి ప్రీమియం మినహాయింపు చేస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 300 ప్రైవేటు హాస్పిటల్స్, 150 ప్రభుత్వ హాస్పిటల్స్‌ను రాష్ట్ర ప్రభుత్వము గుర్తిస్తే, ఇందులో 277 ప్రైవేటు హాస్పిటల్స్, 63 ప్రభుత్వ హాస్పిటల్స్ తమ అంగీకారాన్ని తెలిపాయి. కుటుంబ నిర్వచనములో భర్త యొక్క తల్లిదండ్రులు మాత్రమే ఆదారితులుగా ఉంటారని పేర్కొన్నారు. కాని ఈ విషయములో ఇంకా కొంత స్పష్టత అవసరమున్నది. భార్య తల్లిదండ్రులను కూడ చేర్చవలసియున్నది. ఎన్‌రోల్‌మెంట్ సందర్భంగా ఉత్పన్నమైన సందేహాలను నివృత్తి చేయాలని కోరినాము.

**నివృత్తి చేయవలసిన సందేహాలు :**

1. భార్యా భర్తలు ఉద్యోగస్తులయినప్పుడు, ఒకరు ప్రిమియం చెల్లిస్తే సరిపోతుందని ఉత్తర్వులలో వున్నది. కాని ఇద్దరి తల్లిదండ్రులను ఆధారితులుగా ధరఖాస్తులో పొందుపరిచే అవకాశమున్నదా? లేదా? 104 టోల్ నెంబరు వారు మాత్రము ఇద్దరి తల్లిదండ్రులను ఆధారితులుగా పేర్కొనవచ్చునని చెప్పారు.
2. కొందరు ఉద్యోగుల తల్లి లేదా తండ్రికి రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్డు యున్నది. కొందరికి తెల్ల రేషన్ కార్డు యున్నది. మరికొందరికి వృద్ధాప్య పెన్షన్ వస్తుంది. ఇటువంటి వారిని ఆధారితులుగా హెల్త్‌కార్డులో చేర్చవచ్చునా? లేదా?
3. కొంతమంది ఉద్యోగుల తల్లిదండ్రులకు మైనరు పిల్లలున్నారు. వీరికి ప్రత్యేకంగా రేషన్‌కార్డు యుంటుంది. ఇటువంటి తల్లి దండ్రులను ఆధారితులుగా చేర్చుకోవచ్చునా?
4. భార్య, భర్తలలో ఒకరు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి, రెండవ వారు ఆర్‌టిసి / కేంద్ర ప్రభుత్వ / బ్యాంకు / జీవిత బీమా ఉద్యోగిగా యుంటారు. ఇటువంటి వారిని హెల్త్‌కార్డులో చేర్చవచ్చునా?
5. మన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు సరిహద్దు ప్రాంతములో పనిచేసేవారు ఇతర రాష్ట్రాల పట్టణాలలో నివాసముంటున్నారు. వారి అడ్రసు పేర్కొనుటకు సాఫ్ట్‌వేరులో ఇతర రాష్ట్రాలలోని పట్టణాల పేర్లు రావటం లేవు. ఏమీ చేయాలి?
   ఉదా : తూర్పుగోదావరి జిల్లాలో 'యానం' పట్టణం ఉంది. ఉపాధ్యాయులు, ఉద్యోగులు అనేకమంది యానంలో నివాసం ఉంటున్నారు. యానం అని కొడితే యాక్సెప్ట్ చేయడం లేదు.
6. ఉద్యోగులు ధరఖాస్తులను ఆన్‌లైన్ చేయుటకు చివరి తేది ఏది? ఏ నెల నుండి ప్రీమియమ్ జీతాల నుండి మినహాయింపు చేస్తారు?
7. ఉద్యోగుల ఆరోగ్య పథకము ధరఖాస్తులను ఆన్‌లైన్ చేయునప్పుడు వచ్చే సందేహాలను రాజీవ్ ఆరోగ్యశ్రీ స్కీము (104) వారే నివృత్తి చేస్తారా? ఇతరులెవరైనా యుంటారా?
8. కొంతమంది డ్రాయింగ్ అధికారుల పరిధిలోని ఉద్యోగుల వివరాలు 'వెబ్‌సైట్'లో లేనప్పుడు, అట్టి వివరాలను ఎవరు అప్‌లోడ్ చేస్తారు?
9. మెడికల్ రీయింబర్స్‌మెంట్ స్కీమ్ ఎప్పటిదాక అమల్లో వుంటుంది? 6 నెలల దాకా వుండాలనేది మా అభిప్రాయం. ఎన్‌రోల్ మెంట్ ఆలశ్యం అవుతున్నందున ఇహెచ్ఎస్ ప్రారంభమయినా సమాంతరంగా ఎంఆర్ కూడా వుండాలి.

**ఎన్‌రోల్‌మెంటు గడువు కూడ విధించాలని కోరినాము.**

**(ఎ.నర్సిరెడ్డి)**
అధ్యక్షులు

**(ఐ.వెంకటేశ్వరరావు)**
ప్రధానకార్యదర్శి